తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

గురువారం 09 మే 2024

పేజీలు : 08

Follow :




## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు ఖాయం

### ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్

**బిజినేపల్లి మే 8 (జనం సాక్షి)**

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు ఖాయమని ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం నాడు మండల పరిధిలోని పాలెం గ్రామంలో ఇంటింట తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పది ఏళ్లలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ప్రజలు టిఆర్ఎస్ వైపు ఉన్నారని పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుస్తున్నాడని ఆశ భావం వ్యక్తం చేశారు. అమలు కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠంచెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీకి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## యాదవుల సంక్షేమానికి కృషి చేస్తా





### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

యాదవుల సంక్షేమానికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. యాదవ సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన యాదవుల ఆత్మీయ సమ్మేళనం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. యాదవులు అంటేనే గోవు లాంటి వ్యక్తిత్వం కలవారని, ఇతరులకు ఎలాంటి హానీ చేయడం తెలియని మంచి మనసున్న మారాజులని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మీ సమస్యలను పూర్తి సాయిలో పరిష్కరిస్తానని ఎప్పుడూ ఏ అవసరం వచ్చినా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి మీ సమస్యలను పరిష్కరించుకోవచ్చని, సొంత పనులకు కాకుండా, అందరికి ఉపయోగపడే పనుల విషయంలో నన్ను సంప్రదించవచ్చని ఆయన చెప్పారు. యాదవులు కమ్యునిటీ హాల్ ఏర్పాటుకు సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, గొర్ల కాపరులు సంఘం అధ్యక్షుడు శాంతన్న, పెద్ద గొల్ల శ్రీకాంత్, లక్ష్మన్ యాదవ్, బండి మల్లేష్ యాదవ్, నరేష్ పాల్గొన్నారు.

## జనసంద్రాన్ని తలపించిన నిరంజన్ రెడ్డి ర్యాలీ

### అడుగు అడుగునా పూలవర్షంతో జననీరాజనం



**వనపర్తి బ్యూరో మే 08 (జనం సాక్షి)**

వనపర్తి పట్టణంలో 1,2,3,13,14 వార్డులలో నిరంజన్ రెడ్డి వరుసగా పోచమ్మ గుడి, నడిమిగేరి, రాయిగడ్డ, బ్రహ్మం గారి వీధి, రాంనగర్ కాలనీలో జరిగిన ర్యాలీ జనసంద్రాన్ని తలపించింది. వందలాది మంది నాయకులు, కార్యకర్తలు వెంటరాగా ప్రజలు పూలవర్షం కురిపించారు. ప్రజలు స్పందిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు కోతలు,మంచినీటి కటకట ఏర్పడ్డదని అభివృద్ధి పనులు ఆగిపోయాయని వాపోయారు. మీ హయాములో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందినాము అని అన్నారు నేడు సంక్షేమం అట్టకెక్కిందని మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం రావాలని కోరారు. నిరంజన్ రెడ్డి మహిళను, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ చెప్పిన 4వేల పింఛన్,ప్రతి మహిళకు 2500, కళ్యాణ లక్ష్మితో పాటు తోలం బంగారం, ఆడపిల్లలకు స్కూటీలు, కెసిఆర్ కిట్టు, యువకులకు నిరుద్యోగ భృతి, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంటు, రైతులకు రుణ మాఫీ రైతు బంధు రైతు భీమా ధాన్యంపై బోనస్ అందుతున్నాయని ప్రశ్నించారు.

మిగతా5లో



## ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్‌ను గెలిపించండి

### నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి

**శివ్వంపేట మే 8 (జనం సాక్షి):**

మంది సొమ్ములు మింగడే తప్ప సునీతా లక్ష్మారెడ్డి ఇంట్లకెంచి రూపాయి కూడా తీయదని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని చిన్నగొట్టిముక్కుల, టిక్యాదేవమ్మగూడ, చెన్నాపూర్, పెద్దగొట్టిముక్కుల, గోమారం గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ఆదరించి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించడం జరిగిందన్నారు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన నీలం మధును చేతి గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ కు పంపిద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు సోమన్నగారి లక్ష్మీ రవీందర్ రెడ్డి, సుహాసిని రెడ్డి, కరుణాకర్ రెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ తాళ్ల రాజుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఉమా లక్ష్మీకాంతారావు, పులిమామిడి నవీన్ గుప్త, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్, పెద్దపట్లోరీ మాధవరెడ్డి, కాముని శ్రీనివాస్, జంగం వెంకటేష్, మాజీ జడ్పీటీసీ కమల పూల్ సింగ్, మన్నే నర్సిములు బండారి గంగాధర్, శేరిపల్లి నరేష్, కొడకంచి గణేష్ గౌడ్, వజ్జ శ్రీనివాస్, బిస్కుంద నగేష్, కాముని నగేష్, భవన్నగారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేసీఆర్‌కు తూప్రాన్‌లో ఘన స్వాగతం

**తూప్రాన్ మే 8 (జనం సాక్షి):**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గజ్వేల్ నుండి తూప్రాన్ మీదుగా నర్సాపూర్ సభకు వెళుతున్న క్రమంలో నర్సాపూర్ చౌరస్తాలో తూప్రాన్ మండల టిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. నర్సాపూర్ చౌరస్తా ఆయన చేరిపోగానే టపాకాయలు గుమ్మడికాయలతో స్వాగతం పలికారు అందరికీ అభివాదం చేశారు. ఐదు నిమిషాలు ఆగిన అనంతరం ఆయన నరసాపురం సభకు వెళ్లిపోయారు. కెసిఆర్ వెంట మాజీ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఉన్నారు. తూప్రాన్ పట్టణ మైనార్టీ నాయకులు సత్తార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతికి కంకణం కట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్, కౌన్సిలర్ వెంకట్ గౌడ్, శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు సరాప్ సతీష్, జెడ్పిటిసి రాని సత్యనారాయణ గౌడ్, పురం రవి, మహేష్, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, సంతోష్ రెడ్డి, తూప్రాన్ మనోహరాబాద్ మండలాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.





## మల్దకల్ దేవాలయం దర్శించుకున్న పార్లమెంట్ అభ్యర్థి

**మల్దకల్ మే 8 (జనం సాక్షి)**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట గొంగళ్ల రంజిత్ కుమార్ బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఆయనకు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు.



## గౌడ సంఘం అభివృద్ధికి తోడ్పాటునందించాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నేత బిజ్వార్ మహేష్ గౌడ్**

**మఖ్తల్ మే 08 (జనం సాక్షి)**

తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు తెలంగాణ గౌడ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో గౌడ కులస్తులు వివిధ సమస్యల్లో ఉన్నారని, ప్రమాదాలతో కూడుకున్న వృత్తి గౌడ కులస్తులదని అలాంటి వారికి ప్రభుత్వం సహకారం అందించాలని కోరారు. రైతు బీమా ఇచ్చిన విధంగా గౌడలకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా భీమా చెల్లించాలని కోరారు. సేఫ్టీమోకులను ప్రభుత్వం ఇవ్వాలని, బడ్జెట్‌లో రూపాయిలు ఐదువేల కోట్లను కేటాయించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో గౌడ సంఘం నేత పల్లె లక్ష్మణరావు గౌడ్, ఆంధ్ర జై గౌడ్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నంగెడ్డ రంగారావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అరుణమ్మతోనే అభివృద్ధి సాధ్యం

**మక్తల్ మే 08 (జనం సాక్షి)**

పాలమూరు పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డి కె అరుణమ్మ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజ్వార్ లో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి హెచ్.నర్సింహా మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి బీజేపీ ద్వారానే సాధ్యం అని అన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారు. కావున దేశ అభివృద్ధికై వేలాదిగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటప్ప, నరేష్, సప్పటి నర్సింహా, రాము, చంద్రకాంత్, రాజు, వంశీ, నవీన్, టప్ప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నేతృత్వంలో అవినీతి రహిత పాలన

## 10న పేటలో మోడీ సభ

**బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు**

**నారాయణపేట జిల్లా బ్యూరో మే 8(జనం సాక్షి):**

ప్రధాని నరేంద్ర మోడీ 10 ఏళ్ల పాలనలో అవినీతి రహిత, అభివృద్ధి, సుస్థిర పాలన సాగిందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు అన్నారు. గత అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అవినీతి ప్రజల మధ్య విభజన విద్వేషాలు, కుటుంబ పాలన సాగిందని విమర్శించారు. బుధవారం నారాయణపేట కు వచ్చిన ఆయన 10న జరగబోయే ప్రధాని నరేంద్ర మోడీ సభ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మురళీధర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబ పాలన ,విద్వేష పాలనలో దేశం అనగారిపోయిందన్నారు. నాటు పాకిస్తాన్ విభజనకు కాంగ్రెస్ ఉప్పుకొక పోయి ఉంటే యుద్దాలు వచ్చేవి కావని అన్నారు. దేశం అంతా ఐక్యంగా ఉండేదని అన్నారు. కుటుంబ పాలన సాగించి అవినీతికి పాల్పడి దేశాన్ని అధోగతి పాలు చేశారని అన్నారు.కానీ ప్రధాని నరేంద్ర మోడీ చానిక్యంతో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దరని అన్నారు.నేడు భారత్ ఆర్థిక పరిస్థితిలో ప్రపంచంలో 5వ స్థానంలో నిలబెట్టాలని అస్థానాన్ని 3 వరకు తగ్గించి విశ్వగురుగా దేశాన్ని నిలిపే దిశలో చర్యలు తీసుకుంతున్నారని అన్నారు. ఇండియా కూటమి అవినీతి పార్టీలకు సారథ్యం వహిస్తుంటే ఎన్డీఏ కూటమి దేశ హితం, అభివృద్ధి కోసం సారథ్యం వహిస్తున్నది అన్నారు. బిజెపి నేడు దేశంలోనే కాక ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అన్నారు.మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోడీని చేసేందుకు దేశ ప్రజలు సంసిద్దులుగా ఉన్నారని చెప్పారు. ఈ నెల 10న నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల సభలో పాల్గొంటారని అనంతరం హైద్రాబాద్ ఎల్‌బి స్టేడియంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని తెలిపారు. ప్రధాని సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఈవిఎన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు నాగురావు నామాజీ, కే. రతంగ్ పాండురెడ్డి, బంగారు శృతి, పవన్ కుమార్, పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లు రవి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజుకాంగ్రెస్ నాయకులు.!**

**శ్రీరంగాపూర్ మే 8 (జనం సాక్షి)**

శ్రీరంగాపూర్ మండలం కేంద్రంతో పాటు గ్రామాలలోకంబాలాపూర్ తాటిపాముల గ్రామాలలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంటుశ్రీహరిరాజు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం నిర్వహించినటువంటి కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలోభారీగా జనం నుండి స్పందన వచ్చింది.ఖచ్చితంగాడాక్టర్ మల్లు రవి గారిని డబుల్ మెజారిటీతో గెలిపిస్తాము అలాగే రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేస్తాం అని



మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ లో పనిచేస్తున్నటువంటి ఉపాధి హామీల కూలీల దగ్గరకికూడా వెళ్లికాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలువారిని మరియు వారి కష్టాసుకాలను తెలుసుకోవడం జరిగింది. వారితో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి అయినటువంటి డాక్టర్ మల్లి రవిలి గారికి కచ్చితంగా మీ అమూల్యమైన ఓట్లు వేసివేయించి మల్లు రవిని అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ లిశ్రీహరి రాజు, లిబీసీ సెల్ అధ్యక్షుడు రాజు గౌడ్, ఎస్ బుడ్డయ్య టైలర్ కృష్ణయ్య, జే కృష్ణయ్య జే కొండయ్య ఎం రాముడు సాయి కుమార్, మండల ఎస్సీ సెల్ కోశాధికారి బండారు రంజిత్ కుమార్, రఘు, ఎక్స్ సర్పంచ్ బజార్ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, మండల కాంగ్రెస్ నాయకులు వహిద్, శ్రీరంగాపూర్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు నవీద్, పసుల రాజ వర్ధన్, రాఘవేంద్ర సురేష్, శివసాగర్,చీర్ల విజయ్, శివ, ఏదుట్ల శీను, ఎండి సమీర్, సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన్నే శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా బిఆర్ఎస్‌లో చేరిన యువకులు



**మక్తల్ మే 08 (జనం సాక్షి)**

బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా బుధవారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు యువకులు భారీ ఎత్తున చేరారు. పట్టణంలోని మూడో వార్డుకు చెందిన బంగారి రఘు, జుట్ల అనీల్, సచిన్, ఎలిగండ్ల చంద్రశేఖర్, రాము, జూట్ల బంగారు భరత్, చెట్ల శ్రీనివాసుల తో పాటు మరో 50 మంది చేరారు. అదేవిధంగా మాగనూరు మండల పరిధిలోని నేరేడుగం గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు దాదాపు 50 మంది బిఆర్ఎస్‌లో చేరారు. అంతేకాకుండా కృష్ణ మండలంలోని హిందూపూర్ గ్రామానికి చెందిన 20 మంది వివిధ పార్టీలకు చెందినవారు గులాబీ కండువని కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని నమ్ముకుని వచ్చిన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు. అదే విధంగా వారికి భవిష్యత్తులో పార్టీలో సముచిత స్థానాన్ని కల్పించి వారిని గౌరవిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహా గౌడ్, ఎన్నికల ఇన్చార్జ్ సలీం, మూడో వార్డు కౌన్సిలర్ రాములు, మక్తల్, మాగనూరు మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, అనుగొండ మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, చందాపూర్ అశోక్ కుమార్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు జుట్ల చిన్న అనుమంతు, జుట్ల శంకర్ ఈశ్వర్ యాదవ్ పాల్గొన్నారు.



## అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్**

**కొండపాక,మే 8(జనం సాక్షి):**

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయకుమార్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలలో అపూర్వ స్పందన కాంగ్రెస్ పార్టీకే ఉందని తప్పకుండా విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మారబోయిన పర్శ రాములు, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు వద్లకొండ రవీందర్, ఎన్ఎస్ యుఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భానుచంద్, నాయకులు కొంచెం రవి, కోడెల శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో ఇండియా కూటమి కాంగ్రెస్‌దే అధికారం

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



**చేర్యాల మే 08 (జనం సాక్షి):**
కేంద్రంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీదే అధికారం అని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ అన్నారు. బుధవారం చేర్యాల మండల కేంద్రంలోని సీపీఐ ఆధ్వర్యంలో సీపీఐ బలపర్చిన భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి 10 సంవత్సరాల పాలనలో రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసిందని, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మలిచి కార్మికులకు ద్రోహం చేసిందన్నారు. నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు జమ చేస్తామని చెప్పి అకౌంట్లు తీయించి నల్లధనాన్ని వెలికి తీయడంలో పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. రాష్ట్రాలకు రావలసిన నిధులను ఇవ్వకుండా విభజన హామీలు నెరవేర్చకుండా బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నెలకొల్పడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎల్ఐసి, బ్యాంకింగ్, రైల్వే, విమానయానం, మైనింగ్, రక్షణ రంగాల వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి ప్రైవేటీకరణ చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి పేదలపై మోయలేని భారాన్ని మోపిందన్నారు. లౌకిక భారతదేశంలో దేవుళ్ల పేరుతో మత రాజకీయాలకు పాల్పడుతుందని ఇలాంటి మతోన్మాద, ఫాసిస్ట్ బీజేపీ పార్టీని చిత్తుగా ఓడించి భారత దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, గూడెపు సుదర్శన్, సంగి కనకయ్య, సిద్దిరాం భద్రయ్య, సిరిగిరి రాజు, సిద్దయ్య, రవి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ

**కోహెడ మే 08:(జనం సాక్షి ):**
సిపిఐ పార్టీ బలపరిచిన కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం కోహెడ మండల కేంద్రంలో ఆయన ఇంటిటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, సిపిఐ మండల కార్యదర్శి ముంజ గోపి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసుకుంట్ల శంకర్,మండల సహాయ కార్యదర్శులు బోనగిరి శంకర్, వేల్పుల శ్రీనివాస్, నాయకులు చిట్యాల శేఖర్, కొమ్ముల రాంచంద్ర రెడ్డి,తాళ్లపెల్లి ఎల్లయ్య,గరెపల్లి రవీందర్, జాగీర్ బాలయ్య, సల్ల సతీరెడ్డి,అంతయ్య, బాలరెడ్డి, రదపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకే అంకితమైన సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించండి

## జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి



**కొమురవెల్లి మే 08 (జనం సాక్షి)**
ప్రజలకు సేవ చేస్తూ నిజాయితీ నిష్పక్షపాతంగా వ్యవహరించే సిపిఎం పార్టీ ఎంపీ అభ్యర్థి ఎండి జాంగిర్‌ను గెలిపించాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. మంగళవారం కొమురవెల్లి మండల కేంద్రంలో అభ్యర్థి గెలుపు కొరకు పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ నీతి నిజాయితీగా వ్యవహరించే నాయకులే పార్లమెంట్ కి వెళ్లాలని అలాంటి వాళ్లని ప్రజలు ఎన్నుకోవాలని సూచించారు. 70 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న పాలకులు దేశ ప్రజల సంపదను లక్షల కోట్లు దోచుకొని దాచుకున్నారని మండిపడ్డారు.దోచుకున్న డబ్బులను ఓట్ల కొరకు ప్రజలకు థాయిలాల రూపంలో ఇస్తూ అధికారాన్ని దక్కించుకుంటే పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నాళ్లకు న్యాయం జరగదని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బున్నోడి గుప్పిట్లో ప్రభుత్వం ఉంటే ఉంటే ఆస్తిపరులకే మద్దతుపలుకుతాడని ఇన్నాళ్లుగా పార్లమెంట్‌లో అసెంబ్లీలలో అదే జరుగుతుందని దానికి చరమగీతం పాడాలంటే మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడి ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భువనగిరిలో నిలబడ్డ ఎంపీ అభ్యర్థులకు ప్రజలకు సేవ చేయాలని ఆలోచన ఉంటే తన దగ్గర ఉన్న ఆస్తులన్నీ ప్రభుత్వాలకు రాసిచ్చి ప్రజాక్షేత్రంలో నిలబడి గెలవాలని సవాలు విసిరారు. పోరాటాలే జీవితాలుగా, ప్రజా సమస్యల పరిష్కారమే పనిగా, నిజాయితీగా జీవించడం కోసమే సిపిఎం పార్టీలో ఉంటూ బడుగు బలహీన వర్గాల ప్రజల గొంతుకై ప్రతిరోజు నినదిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్,అత్తిని శారద తాడూరు రవీందర్, నాయకులు ఆరుట్ల రవీందర్, సార్ల నరసింహులు, జ్యోతి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనీల్ కుమార్‌ను గెలిపిద్దాం

## మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప

**టేక్మాల్ మే 8 (జనం సాక్షి)**



టేక్మాల్ మండలంలోని షాబాద్ తాండ గ్రామ పంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ బలపరిచిన జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్‌కి మద్దతుగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బుధవారం గ్రామంలో ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేసీఆర్ కె దక్కుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు రైతులకు వ్యవసాయానికి 24 గంటలు నాణ్యత మైన కరెంటును అందజేసేవారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు కోతల విధిస్తుందని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించిన కేసీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తండావాసులు ఈకార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అవినాష్, కమ్మరి సిద్దయ్య, నాయి కోటి భాస్కర్, గోవిందా చారి, చింత రవి, మహేందర్, సత్యం, సురేష్ దేవుల, బన్సిలాత్, అశోక్, రమేష్, తుకరం, తదితరులు పాల్గొన్నారు.

# సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ గిరిజ షెట్కార్

**నాగలిగిద్ద మే 8(జనం సాక్షి)**



జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఏఐసీసీ స్పోక్స్ పర్సన్ గిరిజ షెట్కార్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ప్రచారం అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలుతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ షెట్కార్ తాను ఎమ్మెల్యే, ఎంపీగా ఉన్న రోజుల్లో పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో అభివృద్ధి చేశాడని గుర్తు చేశారు.సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్

**టేక్మాల్ మే 8 (జనం సాక్షి)**



టేక్మాల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా టేక్మాల్ మండల కేంద్రంలో ప్రతి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేసినటువంటి ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ కు మద్దతుగా మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన మహిళల కోసం ఉచిత బస్సు, 500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ వంటి గ్యారెంటీలు ఇప్పటికే అమలయ్యాయని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు.గత బీఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో పదేళ్ల రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసింది బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నేడు మళ్ళీ కొత్త డ్రామాలు ఆడుతున్నారు అని అలాంటి వారిని ప్రజలు నమ్మరు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేయిగుర్తుకు ఓటు వేసి జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, సుబేదార్ మాన్ కిషన్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మజర్, ఆకులపల్లి పాపయ్య,సుధాకర్, దొడ్డే మోహన్, చల్ల అడివప్ప, విద్యాసాగర్, అనిల్, రాజు, ప్రవీణ్, శివ మల్లయ్య, ఎస్ వి శ్రీధర్, రాజు,శివ గౌడ్, శంకు, సాయి శేషు గౌడ్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పండి

**రాయికోడ్ మే 8 (జనం సాక్షి)**
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు అన్నారు. మండల పరిధిలోని సిరూర్, దౌల్తాబాద్, మాదాపూర్ మహబత్పూర్, పంపాడు షాపూరు కుంజమాల్పూర్ రామోజీ పల్లి తదితర గ్రామాలలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ సెట్కార్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ పది సంవత్సరాల పాటు ఎంపీగా పనిచేసిన బిబి పాటిల్ అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ప్రజలకు రైతులకు అన్ని విధాల మోసం జరిగింద న్నారు. రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ హయాంలోని అన్ని విధాల అభివృద్ధి జరిగిందన్నారు. ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సురేష్ సెట్కార్‌కు భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్, మాజీ జెడ్పిటిసి న్యాయవాది జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పాటిల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రభాకర్, పిఎసిఎస్ చైర్మన్ నాగిశెట్టి, నాయకులు కేదార్నాథ్ పాటిల్, సతీష్, ఏ నరేష్, కాశీనాథ్ రావు నర్సింగరావు పటేల్, మారుతీరావు పాటిల్, మోహన్ రావు ,జనార్ధన్ రెడ్డి,సిద్ధార రఫీక్, మచందర్, నాగేందర్ పాటిల్, సంగమేశ్వర్, వినయ్ కుమార్, నాగభూషణం, చరణ్, ప్రశాంత్ పాటిల్, రాజకుమార్, బాసిత్ పాటిల్, సిరాజుద్దీన్, కాజా పాటిల్ పాల్గొన్నారు.

# చిట్యాల ఉపాధి హామీ క్షేత్రంలో ప్రచారం చేసిన బిజెపి నాయకులు

**వనపర్తి బ్యూరో మే 08 (జనంసాక్షి)**

బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్‌కు మద్దతుగా చిట్యాల గ్రామం ఉపాధి హామీ క్షేత్రంలో మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విడుదల చేసిన నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని నూటికి 95% నిధులు నరేంద్ర మోడీ గారివేనని ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లు%డ% డ్రైనేజీ నిర్మాణం, రైతు వేదికల నిర్మాణం, కేంద్ర నిధులతో హరితహారం మరియు నర్సరీల పెంపకం, గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులచే చెత్త సేకరణ చెత్త ద్వారా ఎరువులు తయారయ్యే సెగ్రిగేషన్ షెడ్లు,



వైకుంఠధా మాలు, ఎల్ఈడి బల్బులు, ప్రతి 1,000 మంది జనాభాకు జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఒక ఆశా కార్యకర్త నియామకం వారికి వేతనాలు, పిల్లలు గర్భిణీ స్త్రీల ఆరోగ్య అభివృద్ధికై కొరకు అంగన్వాడీ కార్యకర్తల ద్వారా పౌష్టికాహార పంపిణీ, బియ్యం పంపిణీ, ఉపాధి హామీ పథకంలో వేతనం 300 రూపాయలకు పెంపు, పారిశుద్ధ కార్మికులకు వేతనాలు చివరికి సర్పంచికి కూడా వేతనాలు కేంద్ర ప్రభుత్వ నిధులేనని గ్రామాల అభివృద్ధికి నేరుగా నిధులు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మోదీకి మద్దతుగా నిలబడి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అదేవిధంగా ఈనెల 11న వనపర్తి కృష్ణదేవరాయ పాలిటెక్నిక్ (రాజు బంగ్లాలో) కళాశాల మైదానం లో జరిగే కేంద్ర హొమ్ మంత్రి గౌ. అమీత్ షా బహిరంగ సభకు ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో మండల అధ్యక్షులు సంభవ వెంకటేష్ మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు కాటమోని శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు జంగిది బాలరాజ్ ప్రదీప్ కుమార్ పరికి శ్రీనివాసులు తీసివేయండి భాస్కరరావు మూడలు వెంకట సాగర్ బూత్ కమిటీ అధ్యక్షుడు జంగిడి యాదగిరి పెద్దమ్మకుల వెంకటేష్ గుట్టకాడి అంజి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సభకు భారీ ఎత్తున తరలిన టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

**మల్దకల్ మే 8 (జనం సాక్షి)**

గద్వాల పట్టణంలోని వైయస్సార్ చౌక్ లో బుధవారం సాయంత్రం నిర్వహించనున్న మాజీ మంత్రి కేటీఆర్ సభకు మల్దకల్ మండలం నుండి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు మోటార్ సైకిల్ ర్యాలీతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేసీఆర్ హయాంలో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో రైతులకు సకాలంలో రైతుబంధు, రుణమాఫీ,నిరంతరం కరెంట్ ఇచ్చేదన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే విద్యుత్ కోతలు,తాగునీటి సమస్యలు తలెత్తాయన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కావస్తున్నా రైతుల గురించి ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. అందుకే ప్రజలందరూ కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించి,కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కెసిఆర్,బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి నాయకత్వం కోరుతూ ప్రజలు స్వచ్ఛందంగా మనసు విప్పి తెలిపినారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మీనిగ రమేష్, రాజు, బడేన్న, మధు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక

**మాగనూరు మే 08 (జనం సాక్షి):**

మా గనూరు మండలం నేరాడుగాం గ్రామం లో బుధవారం కాంగ్రెస్, బిజెపిలకు చెందిన 39 మంది కార్యకర్తలు మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి రామ్మోహన్ రెడ్డి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే అబద్ధపు పాలన సాగిస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేలా బిఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ సలీం, పార్టీ మండల అధ్యక్షులు కడుమూరు ఎల్లారెడ్డి నాయకులు మహిపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,అనంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉష నప్ప, ఈశ్వర్ యాదవ్, జమిల్, ఏళ్ల లింగ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం



**జినేపల్లి మే 8 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటులో అడుగు పెట్టించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని మాజీ సర్పంచ్ ఆవంతి అన్నారు. బుధవారం సాయిని పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీలో పని చేసిన కూలీల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం జరిగింది. రాష్ట్రంలో ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఉందని దేశంలో కూడా రాహుల్ గాంధీ ప్రధాని మంత్రి కావాలంటే మనమందరం కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి మల్లు రవి ని గెలిపిస్తేనే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుషి కురుమయ్య, కొంగరి మద్దిలేటి, బుష్ ఈ సురేందర్, బీసం రాముడు, బోయ యాది, జంతు, బుష్ అశోకు వైద్యం రామానుజన్, గత గల రాముడు, కురుమూర్తి, రేకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపిటీసీ పావని గోపాల్

**పుల్కల్ మే 08 (జనం సాక్షి)**



ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలో మంతూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ పావని గోపాల్ పుల్కల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లోకి చేరారు ఆయన సోదరుడు కృష్ణ అనుచరులు 50 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రివర్యులు, సైన్స్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పావని గోపాల్ మాట్లాడుతూ పదిసంవత్సరాల కాలం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికి ఒక ఉద్యోగం అని చెప్పి మాట తప్పిందన్నారు. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తార్ పటేల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రాన్ని తలపించిన నిరంజన్ రెడ్డి ర్యాలీ

**మొదటి పేజీ తరువాయి..**

ఎఒక్క పథకం అమలు కాలేదని మిమ్మల్ని ఊడగొట్టుకొని హరిగోస పడుతున్నామని ఈ పార్లమెంట్ ఎన్నికలో మీకు, కెసిఆర్‌కి అండగా నిలచి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ నీ గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారు కృష్ణ, నాగన్న యాదవ్, కంచె రవి, కోఫ్షన్ సభ్యులు గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, నాయకులు ఉంగ్లాం. తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, నందిమల్ల రమేష్, సయ్యద్ జమీల్ సూర్యవంశం గిరి, జోహేబ్ హుస్సేన్, అఖిలేంద్ర చిట్యాల రాము, ఆరీఫ్, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**సదాశివపేట మే 8 (జనం సాక్షి)**

సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామంలో పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పలు పార్టీలాను వీడి కాంగ్రెస్‌లో చేరడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీకు మరియు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆమె అన్నారు. పార్టీలో చేరినవారు మాజీ కో ఆప్షన్ మేంబర్ కోర్మని మొగులయ్య, మాజీ వార్డ్ మెంబర్ ఎనకతల రాములు మాజీ మత్సకార సహకార సంఘం అధ్యక్షులు కోర్మని బసవలింగం చిరంజీవి శ్రీనివాస్ బేగరి రాజు బేగారి రోషన్ రమేష్ కల్లపల్లి రమేష్ బేగరి నిరంజన్ మేతరి సుధాకర్ ననిమిదొడ్డి గణేష్ వారి మిత్ర బృందం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గడిల రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాట్ల సిద్ధన్న, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు వడ్ల బీంబాద్రీ చారి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మక్తల్, మే 8 (జనంసాక్షి ):**



తెలంగాణ రైతాంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బాంధవుడుగా మారారని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు గవినోల్ల గోపాల్ రెడ్డి అన్నారు. రైతుల ఖాతాల్లో రైతుబంధు నగదు జమ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశానుసారం బుధవారం మక్తల్ నియోజకవర్గంలోని మండలం నేరడగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి రైతులు పెద్ద ఎత్తున తమ మద్దతును తెలిపి పాలమూరు గళాన్ని పార్లమెంటులో వినిపించేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, నాయకులు శివరామిరెడ్డి, దూళ్ల తిప్పయ్య, నరసింహారెడ్డి, నాగిరెడ్డి, రవీందర్, రాఘవరెడ్డి, మౌలాలి, జి.నరసింహారెడ్డి, అశోక్ గౌడ్, శంకర్ లింగం, కురువ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన కౌన్సిలర్ మేఘ శ్రీపాద కులకర్ణి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



నారాయణపేట మున్సిపాలిటీ పదో వార్డు కౌన్సిలర్ మేఘ,బి ఆర్ ఎస్ యువజన నియోజకవర్గ నాయకుడు శ్రీపాద కులకర్ణి తన సొంత గూడు బిజెపికి వచ్చారు.వారిని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు బిజెపి పార్లమెంటు అభ్యర్థి అరుణ మ్మ కమలం కండువా కప్పి స్వాగతించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత గూటికి రావడం ఆనందంగా ఉందన్నరు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో డీకే అరుణను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేస్తామని తెలిపారు .



## శ్రీతిమ్మప్ప స్వామి దేవాలయంలో అన్నదానం

**మల్దకల్ మే 8 (జనంసాక్షి)**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం దేవాలయంలో అర్చకులు, వాల్మీకి పూజారులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అందుబాటులో ఉండి సేవలు అందించారు. ఈ సందర్భంగా కాకతీయ టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, పద్మారెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందకిషోర్ గుప్తా మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో మే 8 (జనంసాక్షి)**

వనపర్తి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది నందకిషోర్ గుప్తా మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి బుధవారం మృతుడి ఇంటికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గం అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్లు ఎల్ఐసి కృష్ణ, రవి యాదవ్, వనపర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ బాబు, చీర్ల సత్యం సాగర్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సత్య శీలా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి చేరికలు

**ఆత్మకూర్/వనపర్తి ఏప్రిల్ 8 (జనం సాక్షి)**

ఆత్మకూరు మండల పరిధిలోని మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్ ములమల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు 'రాజశేఖర్ రెడ్డి' గర్ల ఆధ్వర్యంలో మూలమల్ల మాజీ సర్పంచ్ రాజుకి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధనంగా ఆహ్వానించారు. ఆత్మకూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు 'రాయచూరు పరమేష్' మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు 'తులసి రాజ్ యాదవ్' మాట్లాడుతూ ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంశి చందు రెడ్డిని గెలిపించడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, పిన్నంచెర్ల మాజీ సర్పంచ్ మచ్చేందర్ గౌడ్, జూరాల మాజీ సర్పంచ్ మైమొద్, గుంటిపల్లి మాజీ సర్పంచ్ ప్రకాష్, బాలకృష్ణపూర్ మాజీ సర్పంచ్ " తుకారాం, మోద్లంపల్లి మాజీ సర్పంచ్ నాగన్న, బీసన్న సోమాంజి మరియు ఆత్మకూరు మండలం కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# పార్లమెంట్ ఎన్నికల బూత్ సన్నాహక సమావేశం

**కృష్ణ. మే 08 (జనం సాక్షి)**

మండలం హిందూపుర్ గ్రామ శివారులో ఉన్న బసవేశ్వర ఫంక్షన్ హాల్ లో పార్లమెంటు ఎన్నికలు బూత్ సన్నాహక బిజెపి సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మను అత్యధిక మెజార్టీ తో గెలిపించేలాగా ప్రతి ఒక్క కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని బిజెపి ముఖ్య నాయకులు మాట్లాడారు. రెండు లక్షల భారీ మెజార్టీతో గెలిపించాలని ముఖ్య నాయకులు అన్నారు. పేద ప్రజలు మరోసారి మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కావాలని కోరుకుంటున్నారు అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 400 సిట్లు గెలవడం ఖాయమని, ముఖ్య నాయకులు చెప్పారు. అనంతరం అదేవిదంగా కురుమూర్తి, వర్కుర్, సుకుర్లింగంపల్లి, అలంపల్లి గ్రామాల నుండి కాంగ్రెస్, బిఆర్,ఎస్ పార్టీల నుండి 30 యువకులు బీజేపీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి జాతీయ కార్యవర్గ సభ్యులు. అమరకుమార్ దీక్షిత్. రాష్ట్ర ఓబీసీ నాయకులు శంకరొళ్ల రవికుమార్. నియోజకవర్గం ఇంచార్జి కర్నెస్వామి. ప్రభారీ, బొక్క బాలిరెడ్డి. ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ, జిల్లా ప్రధానకార్యదర్శి, భాస్కర్. జిల్లా నాయకులు, విద్యాసాగర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,కనక రాజు,దేవారింటి నర్సింరెడ్డి. జిల్లా ఓబీసీ నాయకులు, మల్లేష్, జయానంద్ రెడ్డి. క్రిష్ణ, మాగనూర్ మండలాల అధ్యక్షులు జి శ్రీనివాసులు, నారాయణ. ప్రధాన



కార్యదర్శులు, నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర, నారాయణ బట్, అశోక్ గౌడ, మండల నాయకులు సంజీవ్ రెడ్డి పాటిల్, మల్లారెడ్డి గౌడ, రెండు మండలాల సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు, బూత్ కో ఆర్డినేటర్‌లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి

**శ్రీరంగాపూర్ మే 8 (జనం సాక్షి)**

శ్రీరంగాపురం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన విష్ణు తండ్రి లక్ష్మయ్యలి బి రత్నం భర్త శాంతయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి తెలియజేయడం జరిగింది. దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చవలసిందిగా వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి నాయకులను ఆదేశించారు. మరణించిన కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న మరియు వెంకటస్వామిలి గార్లు తక్షణమే లిమృతుడి తల్లిలి దగ్గరకు చేరుకొని లిమేఘన్న తరపునలి ధైర్యం చెప్పడం జరిగింది మృతుడి కుటుంబానికి లికాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామనిలి మండల నాయకులు హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో



శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు చిన్న గౌడు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటస్వామి, గ్రామ నాయకులు దామోదర్ గౌడు, దశరథం, జానకిరాముడు, ఎల్లస్వామి, గోపాల్, వెంకటేష్, రాముడు, ప్రవీణ్ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి నివాళులర్పించారు.

# ఉపాధి కూలీలకు ఏడాదికి రూ 200 రోజులు పని కల్పించాలి

**కోడేరు మే 8 (జనం సాక్షి)**

వ్యవసాయ రంగంలో యాంత్రికరణ పెరిగిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు పని రోజులు తగ్గిపోతున్నందున ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజులు పని కల్పిస్తూ ప్రతిరోజు కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ డిమాండ్ చేశారు. కోడేరు మండల పరిధిలోని ఎత్తం గ్రామంలో నేడు ఉపాధి హామీ కూలీల తో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశంలో వ్యవసాయ కూలీలకు కూడా సమగ్రమైన చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే వ్యవసాయ



కూలీలకు కూడా ప్రసూతి సెలవులు, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వాలు సమగ్ర చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనాలు చట్టాన్ని సవరిస్తూ ప్రస్తుతం ఉన్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచి కూలీల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ఆయన సూచించారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మికుల సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షునిగా యల్లపోగు వెంకట్, కార్యదర్శిగా ముద్రగొ ల్లా భారతి, ఉపాధ్యక్షులుగా షా గాది మహేష్ ,చక్కెరల రాములు, పబ్బా కమలమ్మ, అల్లాడి ఉస్సేనమ్మ, వడ్డే వెంకటమ్మ, సహాయ కార్యదర్శులుగా కుమ్మరి కృష్ణయ్య ,రాసాల సాయమ్మ, నల్లవెల్లి గోపాల్ ,జి శివకుమార్ లతోపాటు 22 మందితో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కోడేరు మండల నాయకులు ఆది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బంది కాణా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం : సిపిఎం

## ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థి డా, మల్లు రవి ని గెలించాలి



**కోడేరు మే 8 (జనం సాక్షి)**

మండల కేంద్రంలో బిజెపి బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దామని పుస్తకాన్ని ఆవిష్కరించారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని సిపిఎం ఆధ్వర్యంలో ముద్రించిన బిజెపి బందీ ఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం అనే పుస్తకాన్ని మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం గతంలో చేసిన ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కిందని ఆరోపించారు ప్రతి పేదవాడి అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామన్న మోడీ వాగ్దానం ఇప్పటికీ కలగాలని మిగిలిందని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వాళ్లకు అప్ప చెప్పడంలో బీజేపీ ప్రభుత్వం ముందుందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకం అమలులో నిధులను కట్ చేస్తూ కూలీల విరోధిగా బిజెపి ప్రభుత్వం తయారయిందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించి నాగర్కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గంలో ఇండియా బల్లపరిచిన కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి ని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఈశ్వర్ రమేష్ ఎండి మాలిక్ సిపిఎం ఆయా గ్రామాల కార్యదర్శిలు శివశంకర వరప్రసాద్ వి రాజేష్ మరాటి వెంకటయ్య సీనియర్ నాయకులు బ్యాగ శివుడు వి లక్ష్మయ్య జై నరసింహ ఎస్ నరసింహ రాజాపూర్ బాలయ్య ఆది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## జోరుగా సాగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

**కృష్ణ మే 08 (జనం సాక్షి)**

మండలం అలంపల్లిలో కాంగ్రెస్ నాయకులు మహబూబ్నగర్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి. గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.